


# నవభూమి వరంగల్

అనుబంధం

27 అక్టోబర్,2024 ఆదివారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### పేదలను అభివృద్ధి చేయడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల.యశస్విని రెడ్డి



**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్(26)** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేదలను అభి వృద్ధిచేయడమే కాం[గ్రె]స్ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల.యశస్విని రెడ్డిఅన్నారు.పాలకుర్తినియోజకవర్గంలోని తొర్రూరు పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే పాల్గొని సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం లబ్ధిదా రులకుఅందచేసారు.నియోజకవర్గంలోని పెద్దవంగర,తొర్రూరు పట్టణం,మండలంలో అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన60మంది బాధితులకు మంజురైన 18 లక్షల పద్నాలుగు వేల రూపాయలు (18,14,000)చెక్కులనుఎమ్మెల్యేయశస్విని రెడ్డిలబ్ధిదారులకుఅందచేసారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారానే కాకుండా వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తు న్నారనిఅన్నారు.ప్రజాసంక్షేమం కోసం ప్రభు త్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యేయశస్విని రెడ్డితెలిపారు.దేశంలో ఎక్కడలేని విధంగా మనరాష్ట్ర%శీ%లో ప్రజాకర్షక పథకాలను రూప కల్పనచేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షే మమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మా ణ%శీ%గా ముందుకు సాగుతున్నారనిఎమ్మెల్యే .సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరుచేసిన సిఎం రేవంత్రెడ్డికిఎమ్మెల్యే యశస్విని రెడ్డిలకు లబ్ధిదారులు ధన్యవా దాలు తెలిపారు.ఈకార్యక్రమంలోప్రజాప్రతి నిధులు, బ్లాక్ మరియు వివిధ మండలలా అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, తాజామాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, తది తరులు, పాల్గొన్నారు..

# ఆస్పత్రులు సీజ్




2

### వడ్ల కొనుగోలు కేంద్రం

# ప్రారంభించిన శివరాజ్

- పెద్ద పహాడ్,గోపరాజుపల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రం
- జనగామ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్.బసుక.శివరాజ్ యాదవ్



**జనగామనవభూమి ప్రతినిధి అక్రోబర్(26)** జనగామ మండలంలోని పెద్ద పహాడ్ గోప రాజుపల్లి గ్రామలలో పిఎసిఎస్ వడ్ల కొను గోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని శనివారం ప్రారంభిం చారు. ఈకార్యక్రమంలో పిఏసిఏస్ చైర్మన్ నిమ్మతి. మహేందర్ రెడ్డి జిల్లాకాంగ్రెస్ ఉపా ధ్యక్షులు గంగం నరసింహ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కోకన్వీనర్ మిద్దేపాక సిద్దులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాలనర్సిరెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు నామాలశ్రీనివాస్, శిలం.కొండల్రెడ్డి, బన్సీ.నాయక్,పెద్ద పహాడ్ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,సీనియర్నాయకులుబడికి.కృష్ణస్వామి,గ్రామశాఖఅధ్య క్షులు జడలు మల్లేష్, కడ కంచి కొమురయ్య,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తోటపల్లి రాజిరెడ్డి,ఏదుల లక్ష్మ య్య,నామాల పెద్ద రాములు, హరిబాబు ,ఏదుల.ఉప్పలయ్య,గొల్లపల్లి. పరశురాములు,గ్రామశాఖ యూత్అధ్యక్షులు వరిమడ్ల వెంకటేష్,లింగాల వెంకట్ రాంరెడ్డి,పిడుగు సుధర్శనం,పిడుగురమేష్, కడకంచి.అనిల్,హమాలీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




3

# ఆస్పత్రులు సీజ్

◆ నిబంధనలు పాటించని ఆస్పత్రులు సీజ్

◆ డాక్టర్ వెంకటరమణ

◆ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్

**వరంగల్ నవభూమి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ తన సిబ్బందితో కలిసి శివనగర్ లోని హెల్త్ లైన్ డయాగ్నొస్టిక్ సెంటర్ ఫోర్ట్ వరంగల్ లో ఆర్ఎంపి క్లినిక్ ను తనిఖీ చేసి సీజ్ చేయడం జరిగినది వీరు అర్హత లేకుండా రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్నందుకు వీరిపైన చట్టప్రకారం చర్యలు ఉంటాయని తెలిపినారు ప్రైవేట్ హాస్పిటల్స్ ,క్లినిక్కులు, పోలీక్లినిక్కులు, నడిపే వారు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని కోరారు జిల్లాలో అన్ని క్లినిక్కులు, పోలీ క్లినిక్కులు, ల్యాబులు హాస్పిటల్స్ ,వెల్నెస్ సెంటర్లు, ఫీజియోథెరఫీ సెంటర్లు, కంటి దావకానలు క్లినిక్కులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, అలాగే ఆయుర్వేద, యునాని, హోమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి అన్ని దావకానలు క్లినిక్కులు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో పెనాలిటీ వేసి సీజ్ చేయటము జరుగునని తెలిపినారు అటువంటి క్లినిక్కులు, ఆసుపత్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడును అని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలోని ప్రత్యేక బృందాలు ప్రతి క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్ హాస్పిటల్స్ ఆయుష్ సెంటర్లను కూడా తనికీ చేసి నిబంధనల ప్రకారం లేని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడును అని తెలిపారు. ఆర్ఎంపీలు పీఎంపీలు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకుడదని వారి కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలనీ ఇంజెక్షన్లు, సెలైన్ లు పెట్టరాదని అల్లోపతీ వైద్యం చేయరాదని వారి దగ్గర మందుల నిల్వ ఉంచుకోరాదని అయన తెలిపారు. వి దే శా ల లో వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు తప్పనిసరిగా ఎఫ్ ఎం జి ఈ టెస్టులో ఉతీర్ణులై, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని తర్వాతనే హాస్పిటల్స్ లో వైద్యము చేయాలని తెలిపారు.ప్రతి వైద్యుడు తప్పనిసరిగా ప్రిస్క్రిప్షన్ లెజబుల్ గా మాత్రమే వ్రయాలని కోరారు.ప్రతి క్లినిక్, పోలీక్లినిక్, నర్సింగ్ హోమ్ హాస్పిటల్ ఆయుష్ క్లినికల్, పోలీ క్లినిక్ ఆసుపత్రుల వారు వారి వారి సెంటర్లలో వసూలు చేయి ఫీజుల వివరములు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషలో రిసెప్షన్ నందు బోర్డులు ఏర్పాటు చేయాలనీ, ఆ ప్రకారమే రోగుల నుండి చార్జీలు వసూలు చేయాలనీ, అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పరిశుభ్రత, సౌకర్యాలు అందించే విషయంలో ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వారి, వారి ఇంస్టిట్యూట్స్లో పని చేసే వైద్యులు వారి రిజిస్ట్రేషన్ నంబర్లు, వారి వారి విద్యార్హతలు కూడా రిసెప్షన్ వద్ద ప్రదర్శించాలని కోరారు.ప్రతి హాస్పిటల్ , నర్సింగ్ హోమ్ వారు నిర్ణయించుకున్న రేట్స్ (రాక్ రేట్లను) ప్రతి సంవత్సరం జూన్ నెల మొదటివారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందచేయాలని లేనిచో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.సి-సెక్షన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉంటుంది అనవసరంగా ఇండికేషన్ లేకుండా సి-సెక్షన్ కాన్పులు చేస్తే అట్టి డాక్టర్లపై చర్యలతో పాటు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కు రాసి సదరు వైద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎం టి పి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిబండలంకు లోబడి ఇద్దరు డాక్టర్ల సమక్షలో అబార్షన్ చేయాలనీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





వచ్చిన జబ్బుల గురుంచి పేషెంట్లకు తప్పనిసరిగా వారికీ అర్ధమయ్యే భాషలో వివరించాలని, జబ్బుకు అయ్యే ఖర్చులని కూడా ముందుగానే వివరించాలని, రోగుల హక్కులు, బాధ్యతలు ప్రతి ఆసుపత్రలో తెలిపే విదంగా బోర్డులను ఏర్పాటు చేయాలనీ కోరారు.మలేరియా డెంగ్యూ టీబీ, ఎయిడ్స్ వంటి వ్యాధులు సోకిన వారి వివరములు ప్రతినెలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు తెలపాలని కోరారు.

జిల్లాలో తనికీ బృందాలు నిరంతరం క్లినిక్కులు, ఆస్పత్రులు, తనికీ చేస్తుంటాయని, తనికీ అధికారులు అడిగిన వెంటనే అన్ని రకాల అనుమతులకు సంబందించిన సర్టిఫికెట్లు, సిబ్బంది వివరములు ధరల పట్టికలు చూపించవలెనని తెలిపినారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ ,డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,ఎస్ ఓ విజయలక్ష్మి, ఎల్ డి కంప్యూటర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మురళి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి అక్టోబర్ 26 (నవభూమి):**రాయపర్తి మండలం లిసన్నార్‌లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతుల కొమురుమాళ్ళు కుమారుడు మురళి (పండు)మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన.రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు .ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, పూస మధు తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండల రైతులకు పోలీసు వారి విజ్ఞప్తి



**రాయపర్తి 26 అక్టోబర్ (నవభూమి ):** రాయపర్తి మండల రైతులు వారి యొక్క పంటను ఆరబోయడానికి బీటీ రోడ్ల పైన అర పోస్తున్నారు దాని వలన వాహనాలపై వెళ్లే వారికి ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది కావున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోగలరు. తర్వాత రైతులు ఆరబోసినటువంటి ధాన్యం దొంగతనాలు జరుగుతున్నాయి.అందువలన ధాన్యాన్ని ఐకెపి సెంటర్ చేరేవరకు దొంగతనం జరగకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా రాయపర్తి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ కే .శ్రావణ్ కుమార్ రైతులకు విజ్ఞప్తి చేశారు.

## మృతురాలికుటుంబానికి కాంగ్రెస్నాయకులు ఎడవెల్లి సోమమల్లయ్య ఆర్థిక సహాయం

### పాలకుర్తి కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి.సోమమల్లయ్య

**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్(26)** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కాంగ్రెస్పార్టీ నాయకులు గాదెపాక రాంచం దర్ సతీమణి సైదమ్మ(53) గత శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందినారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులను శనివారం పాలకుర్తిసీనియర్ కాంగ్రెస్పార్టీ నాయకులు ఎడవెల్లి.సోమమల్లయ్యపరామర్శించారు రూ.5 వేల రూపాయలు ఆర్థికసహాయాన్నీ అంద జేశారు.మృతురాలి కుటుంబ సభ్యు లైన భర్త రాంచందర్ కుమారుడు మధన్ మోహన్లనుకలసిఓదార్చారు.సోమమల్లయ్య 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్నిఅందజేశారు.ఈకార్యక్రమంలోగాదెపాక.యాకసోమయ్య(రిటైర్డ్ వైద్యులు) ఎడవెల్లి సుభాష్,సునీల్ మహాజన్,బలుగుల.సోమ నర్సయ్య,గాదెపాక (గడ్డమీది)సమ్మయ్య,ఎడవెల్లి.వెంకన్న,భాస్కర్ రెహమాన్,గాదె పాక.నాగన్న,నర్సయ్య,యాటాల ప్రేమ్ జిత్ (చింటు) తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిర్లక్షం వల్లనే గిరిజనబిడ్డ శ్రీను ఆత్మహత్య చేసుకున్నాడు

**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్(26)** ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే పాలకుర్తి నియోజక వర్గంలోని కొండాపురం గ్రామ శివారు మేకల తండ వాసుడైన గిరిజనబిడ్డశీనుఆత్మహత్య చేసుకున్నాడని మాజి ఉప ముఖ్య మంత్రి స్టేషన్ ఘనపూర్,మాజి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యవిమర్శించారు.శ్రీను కుటుంబానికి ప్రభుత్వం న్యాయంచేయాలని కోరుతూ శని వారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని చౌరస్తా వద్ద మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికిమాజీమంత్రివర్యులు సత్యవతి రాథోడ్తో కలిసితెలంగాణరాష్ట్ర తొలిఉపముఖ్య మంత్రి ,స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొన్నాని మాట్లాడారు.అంతకు ముందు శీను స్వంత ఇంటికి వెళ్లివారికుటుంబసభ్యు లను పరామర్శించినారు. ప్రభుత్వంన్యాయం జరిగేవరకు పోరాడుతామని మాటనిచ్చారు ఈకార్యక్రమంలో స్టేషన్ఘనపూర్ బిఆర్ఎస్ నాయకులు గుర్రం.చిట్టిబాబు,కనకం.గణేష్ గుండె. మల్లేష్, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీశ్రేణులు,తదితరులు పాల్గొ న్నారు.



## శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి



**కాటారం,అక్టోబర్ 26 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన కాళేశ్వరం లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి శనివారం రోజున కుటుంబ సభ్యులతో కలసి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు.వారిని అర్చకులు రాజ గోపురం వద్ద పూర్ణ కుంభ స్వాగతం పలికి ఆహ్వానించారు.అనంతరం స్వామి వారికి అభిషేకం,శుభానంద అమ్మవారి దర్శనం చేసుకున్నారు.అమ్మవారి ఆలయంలో జడ్జి దంపతులకు సూపరెండెంట్ బుర్రి శ్రీనివాస్ శేష వస్త్రాలతో సన్మానించగా అర్చక స్వాములు వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డి బోనాల కిషన్,డిఎస్పి,సీఐ,ఎస్ఐ లు మహాదేవపూర్ డిప్యూటీ తాహసిల్దార్ కృష్ణ,వివిధ జిల్లా కోర్టు జడ్జిలు,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల హక్కులను కాపాడుతాం

**తొర్రూరు,నవభూమి** విద్యుత్ కార్మికుల హక్కుల సాధనకు కృషి చేస్తామని ఐఎన్ టియుసి టిఎస్ ఈఈ -327 డివిజన్ అధ్యక్షులు ఎస్కే పాషా, ప్రధాన కార్యదర్శి కె . వీర సోములు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో ఐఎన్ టీ యూ సీ (టిఎస్ ఈఈ -327) యూనియన్ వార్షికోత్సవం నిర్వహించారు. 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు అండగా ఐఎన్టియుసి ఉంటుందని అన్నారు. ఎన్పీడీసీఎల్ పరిధిలో అన్ మ్యాన్డ్ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు సంఘం అండగా నిలుస్తుందన్నారు.వారికి నైపుణ్యం ఆధారంగా వేతనాలు మంజూరు చేయించడంలో సంఘం పాత్ర ఎనలేనిదన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికై సంస్థ ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. సంఘ కార్యక్రమాలకు ఆకర్షితులై అనేక సంఘాల నాయకులు ఐఎన్టీయూసీలో చేరుతున్నారని తెలిపారు. విద్యుత్ కార్మికుల సంక్షేమమే ఎజెండాగా టీస్ ఈ ఈ-327 పనిచేస్తుందన్నారు. ఐ ఎన్ టి యు సి సంఘ అధ్యక్షులు సంజీవరెడ్డి నాయకత్వంలో విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పసుపులేటి మధు,నాయకులు యాకూబ్, ధరావత్ సికిందర్, నాగరాజు, సునీల్, రవికుమార్, బోజాలు, నరసయ్య, జహంగీర్, ఖాజాబీ సంధ్య తదితరులు పాల్గొన్నారు.



### చాప్టర్ అబస్టెట్రిక్స్ గైనకాలకి వార్షికోత్సవ సదస్సులో

# పాల్గొన్న వరంగల్ ఎంపి

### వరంగల్ ఎంపి డా.కడియం.కావ్య




**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్(26)** తెలంగాణ చాప్టర్ ఆఫ్ అబస్టేట్రిక్స్ గైనకా లజీ 7వ వార్షికరాష్ట్ర సదస్సులో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. శని వారం వరంగల్ వేదికగామడికొండలోని రెడ్డి కన్వెన్షన్లో నిర్వహించిన అబస్టేట్రిక్స్ గైనకా లజీ తెలంగాణ చాప్టర్7వవార్షిక రాష్ట్ర సద స్సులో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిలుగా హాజరై మాట్లాడారు.. ఈసందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి సుమారు2వేల మంది గైన కాలజిస్టులు హాజరైన ఈ సమావేశాన్ని జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ ప్రధానంగా గైనకాలంజస్ట్ లు మహిళలు కాబట్టి మహిళల మానసిక, ఆరోగ్య విషయాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. మహిళలకు వివిధ దశలలో వచ్చే అనారోగ్య సమస్యలను వారికీ అర్థం అయ్యే విధంగా వివరించాలని అన్నారు. కౌమార దశ నుండి గర్భిణీలు, మోనోపాజ్, క్యాన్సర్, వయో వృద్ధులు ఎదుర్కొనే సమస్యల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. రక్త హీనంత, పౌష్టిక ఆహార లోపం వంటి వాటితో పాటు క్యాన్సర్ స్క్రినింగ్ టెస్ట్ లు చేయాలని అన్నారు. కోవిడ్ తర్వాత డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలతో సతమతమౌతున్నారని కావున మానసిక సమస్యలు, మెంటల్ హెల్త్ పై కూడా దృష్టి సారించాలని వివరించారు. రానున్న రోజులలో కేంద్ర ప్రభుత్వం నుండి రీసెర్చ్ మరియు పరిశోధనలు చేయడానికి అధిక నిధులు కేటాయించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఆధునిక శస్త్ర చికిత్సలు, వ్యాధులపై పరిశోధనలు జరిపే విధంగ తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మహిళాసాధికారత%శీ%టే కేవలం ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యంగా కూడా బలంగా ఉన్న ప్పుడే నిజమైన సాధికారత సాధించినట్లు అవుతుందని తెలిపారు.ఇంత మంచి సమావేశాన్ని వరంగల్ వేదికగా నిర్వహించి నందుకు ప్రత్యేక అభినదనలు తెలిపారు ఈ కార్యక్ర మంలో కాళోజి హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, డాక్టర్ శాంత కుమారి, డాక్టర్ జామునదేవి, డాక్టర్ నర సింహ రెడ్డి, డాక్టర్ సంధ్యా రాణి, డాక్టర్ మధు చంద్ర, గైనకాలంజస్టు తదితరులు పాల్గొన్నారు.

### గుడుంబా స్థావరాలపై

# ఎక్సైజ్ శాఖ అధికారుల దాడులు

**కాటారం,అక్టోబర్ 26 నవభూమి ప్రతినిధి:**వరంగల్ ప్రోహిబ్యుషన్ %ఒ% ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ జి.అంజన్ రావు,జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రోహిబ్యూసన్ %ఒ% ఎక్సైజ్ అధికారి వి.శ్రీనివాస్ ల ఆదేశాల అనుసారంగా శనివారం రోజున ఉదయం కాటారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మహాముత్తారం మండలంలోని బొర్లగూడెం,పోచంపల్లి,స్థంబంపల్లి, సింగారం, గాజరాంపల్లి,పెగడపల్లి గ్రామాలలో నాటు సారా తయారు చేస్తున్న స్థావరాలపై దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 8 కేసులు నమోదు చేసి,నలుగురు నాటు సారా నిర్వాహకు లను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ బి.కిష్టయ్య తెలిపారు.

43 లీటర్ల నాటు సారా,ఐదు కిలోల పటిక,ఏడు కిలోల ఈస్ట్,3.6 లీటర్ల మద్యం,5.6 బీర్లు,150 కేజీ ల పంచదార ను స్వాధీనం చేసుకుని,2300 లీటర్ల శర్కర పానకాన్ని ధ్వంసం చేశారు.గ్రామాల్లో ఎవరైనా నాటుసారా అమ్మిన, తయారు చేసిన,రవాణా చేసిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ దాడుల్లో భూపాలపల్లి డిటిఎఫ్ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ ఎస్.రాజసమ్మయ్య,కాటారం ఎక్సైజ్ ఎస్ఐ బి.కిష్టయ్య,వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ ఏసి ఎన్.రజిత, హెడ్ కానిస్టేబుల్ లు రాంచందర్,శ్రీకాంత్ లు, కానిస్టేబుళ్లు వెంకటరాజు,సునీల్,వెంకన్న,వరుణ్, శివ తదితరులు పాల్గొన్నారు.









నవభూమి



# రక్తదానం చేసిన రాయపర్తి యువతకు అభినందన



**రాయపర్తి 26 అక్టోబర్ (నవభూమి ):**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ఝా ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలోవర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య గారిసూచనల మేరకు వర్ధన్నపేట సబ్ డివిజనల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈ రోజున ఉదయం 9 గంటలకు రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పాలకుర్తిలోని శివం గార్డెన్లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాయపర్తి మండలంలోని యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసిన వారిని అభినందించిన వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ మరియు వర్ధన్నపేట ఏసిపి ,సిఐ, ఎస్సై రియు రాయపర్తి ఎస్సై శ్రావణ్ కుమార్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన వారు కళ్యాణ్ గౌడ్ ,శివరాజు ,సంతోష్ తదితరులు.

# బిల్లులు సకాలంలో చెల్లించి అభివృద్ధికి తోడ్పడగలరు

### పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్



**నల్లబెల్లి నవభూమి అక్టోబర్ 26** నల్లబెల్లి గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీకి కట్టవలసిన ఇంటి పనులను సకాలంలో చెల్లించి గ్రామపంచాయతీ అభివృద్ధికి పాటుపడగలరని మనవి. పెండింగ్ లో ఉన్న ఇంటి పన్ను బిల్లులతోపాటు ప్రస్తుతం గడుస్తున్న సంవత్సరానికి సంబంధించిన బిల్లులు సైతం సకాలంలో చెల్లించాలని కోరుతున్నాము గ్రామపంచాయతీలో పెండింగ్ బిల్లులు ఉండడం చేత కొన్ని అభివృద్ధి పనులకు గ్రామపంచాయతీ నుండి చేయాల్సిన అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుందని తద్వారా ఏ పని చేయలేకపోతున్నాము. ఓ పక్క ప్రభుత్వ నుండి గ్రామపంచాయతీకి రావలసిన నిధులు విడుదల కాకపోవడం మరోపక్క ఇంటి పన్నుల బకాయి లు ఉండడం చేత పంచాయతీ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది కావున నల్లబెల్లి గ్రామ ప్రజలు వెంటనే బకాయి ఉన్న ఇంటి పన్ను తో పాటు ప్రస్తుత సంవత్సరం ఇంటి పన్ను చెల్లించి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాం. నల్లబెల్లి పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్

# తాసిహల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

**నల్లబెల్లి-నవభూమి:** రైతుల భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో రైతులను ఆకాంక్షలు విధిస్తున్న తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన అనంతరం ప్రజాసంఘాల నాయకులు బట్టు సాంబయ్య బొట్ల నరేష్ మాట్లాడుతూ... నల్లబెల్లి మండలం వివిధ గ్రామాల నుండి భూమి కొనుగోలు చేసుకుని రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకున్న రైతుల పట్ల ఆంక్షలు విధిస్తూ రైతులను రైతులకు ఇబ్బంది చేస్తున్నారని అన్నారు. రైతులకు స్లాట్ బుకింగ్ అయినా భూమి కోర్టు ఆదేశాలుతో తప్ప రిజిస్ట్రేషన్ నిలుపుదల చేసే అధికారం తాసిల్దార్ కు లేదని అన్నారు ఇట్టి విషయంపై సంబంధిత జిల్లా కలెక్టర్ స్పందించి రైతులను ఇబ్బంది గురిచేస్తున్న నల్లబెల్లి తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో. బీసీ సంఘం జిల్లా నాయకులు పల్లె పర్వతాలు ఓదెల రవి రమేష్ పాల్గొన్నారు



# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నర్సంపేట డివిజన్ అధ్యక్షులుగా బొట్ల పవన్ ఏకగ్రీవం



**నల్లబెల్లి-నవభూమి అక్టోబర్ 26** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు ఉద్యమించి, అనేక పోలీస్ కేసులకు గురిఐ కోర్టుల చుట్టు తిరుగుతు తెలంగాణ రాష్ట్రం ఏర్పడే దాక ఉద్యమించిన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ముచ్చింపుల గ్రామానికి చెందిన అడ్వకేట్ బొట్ల పవన్ ని నర్సంపేట డివిజన్ అధ్యక్షునిగా ఎంపిక చేసినట్టు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం,సామాజిక, భౌగోళిక తెలంగాణ కోసం ఇకనుండి పనిచేస్తానని డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బొట్ల పవన్ తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులందరినీ సంఘటితం చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెలకు ప్రతి ఉద్యమకారుడికి 25 వేల పెన్షన్ సౌకర్యం, 250 చదరపు గజాల ఇంటి స్థలం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రతి ఉద్యమకారుడికి గుర్తింపు కార్డులు, బస్సు, రైల్ సౌకర్యం జార?ఒడ్ రాష్ట్రం తరహాలో ఇవ్వాలని కోరారు. తమ ఎన్నికకు సహకరించిన, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు కి, జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్ కి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# మూఢనమ్మకాలను ప్రేరేపిస్తున్న బిజెపి పార్టీకి రాబోయే రోజుల్లో పతనం తప్పదు



**నల్లబెల్లి నవభూమి:** నల్లబెల్లి సి పి ఎం గ్రామ మహాసభ కామ్రేడ్ బొడిగే సమ్మయ్య ఇంటిలో జరిగినది ఈ సమావేశం నాకు జిల్లా నాయకులు బి సమ్మయ్య హాజరైనారు వారు మాట్లాడుతూ దేశంలో అనేక రకాల సమస్యలు వున్నా ఇప్పటికీ బిజెపి వాటి సమస్యలు పరిష్కరించకుండా మూఢనమ్మకాలను బలోపేతం చేయడానికి ప్రయత్నం చేస్తున్నది రాబోయే కాలంలో అనేక రకాల ఘర్షణలకు అవకాశం ఇచ్చే విధంగా వున్నది శాస్త్రీయంగా అధ్యయనం చేయాలి అని అన్నారు ఈ మహాసభలో శాఖ కార్యదర్శి గా బోడిగే సమ్మయ్య ఎన్నిక అయ్యారు కే క్రాంతికుమర్ నారాయణస్వామి సారయ్య పల్లెరవి మనోహర్ వీరాచారి పాల్గొన్నారు

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్

**వరంగల్ నవభూమి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ల విడుదల చేయాలని వరంగల్ జిల్లా నర్సంపేట గెస్ట్ హౌస్ నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ అనంతరం నర్సంపేట ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా చేసి వినతి పత్రం అందించడం జరిగింది అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ...




# జిల్లాలో విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు

### పని చేయనున్న ఎలెక్టరోల్ రిజిస్ట్రే షన్ అధికారులు,

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్ (26)** ఓటర్ జాబితా సవరణ 2024-25కు సంబం ధించిన స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్)ప్రోగ్రామ్ ఎలక్టోరల్ రోల్ లోని పేరు నమోదు, ప్రస్తుత వివరాలను సరిదిద్దడం, మరణించిన కుటుంబసభ్యుల పేరును తొల గించడంగురించి ఓటర్లకు అవగాహన కల్పిం చడానికివివిధకార్యక్రమాల్నిచేపడుతున్నట్టు కలెక్టర్ వివరించారు. 1జనవరి2025 నాటికి 18 సంవత్సరాలు నిండి ఉండే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదయ్యే.హక్కు వినియోగించుకోవాలని కోరారు. నవంబర్ 1 వ తేదీన అన్ని ఇంజనీరింగ్ ,డిగ్రీ, మెడికల్, పాలిటెక్నిక్ ఐటిఐ కాలేజీల్లో ఓటరునమోదు కార్యక్రమాలు,ఎలెక్టోరల్ లిటరసీ క్లబ్స్ నిర్వ హణఉంటుందని,దీనికిసమన్వయఅధికారులుగా,డీఈఓ,డిఐఈఓలు అన్నికాలేజ్ల ప్రిన్సి పాల్స్, ఈఆర్వో ఎఈఆర్వోలు ఉంటారని తెలిపారు .నవంబర్2న జిల్లా యువజన క్రీడ అధికారి, జిల్లాఉపాధిఅధికారి,బూత్ లెవెల్లో యువతకోసం ఎన్రోల్మెంట్క్యాంపులనునిర్వహిస్తారని తెలిపారు. నవంబర్7న గిరిజన గ్రామాలల్లో ఎన్రోల్మెంట్ క్యాంప్స్ ఏర్పాటు ఉంటుందని వీటికి జిల్లాగిరిజన సంక్షేమ అధికారి,ఈఆర్వో ఎఈఆర్వోలు సమన్వయ అధికారులుగావ్యవహరిస్తారన్నారు. నవంబర్8న అడిషనల్ పీడీ,డి,ఆర్డిఓ మెప్మా పీడీ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాలసభ్యులతో మొదటిసారి ఓటరుగా నమోదయ్యే వారికి అలాగే కొత్తగా పెళ్ళైన మహిళలను ఓటరుగా నమోదు చేయడం అలాగే వారికి ఓటు హక్కు పైన అవగాహన కల్పిస్తారన్నారు. అదేరోజున మున్సిపల్ కమీ షనర్,జిల్లాసంక్షేమఅధికారి, అడిషనల్ పీడీ డిఆర్డీఓ మెప్మా పీడీ ఎఆర్వో, ఏఈఆర్ఓల ఆద్వర్యంలోమండలఅసెంబ్లీ,జిల్లాస్థాయిలో రంగోలి, మెహందీ పోటీలను నిర్వహించి అవగాహన కల్పించనున్నారని కలెక్టర్ తెలిపారు. నవంబర్12న డిఈఓ, డిఐఈఓఅద్వ ర్యంలో స్కూల్స్, కాలేజ్లో ఎలెక్టోరల్ లిటరసీ క్లబ్లను ఏర్పాటు చేసి భవిష్యత్లో ఓటరుగా మారే విద్యార్థులకు ఓటు హక్కుపైన అవ గాహన కల్పిస్తారన్నారు. నవంబర్19న ఈ ఆర్.ఓ, ఎఈఆర్ఓల అద్వర్యంలో నిర్వహిం చే పాఠశాల బూత్ లెవల్ అధికారుల క్యాం పైన్ గురించి క్షేత్రస్థాయిలో ఎలక్టోరల్ పద్దతి పైన ఓటరులకు అవగాహనకల్పించనున్నా రని తెలిపారు. నవంబర్ 26న డిప్యూటీకమి షనర్ ఆఫ్ పోలీస్,మున్సిపల్ కమిషనర్, జిల్లాసంక్షేమఅధికారి, అడిషినల్ పీడీ డిఆర్ డిఓ మెప్మాపీడీ,ఈఆర్ఓ, ఎఈఆర్వో ఎన్జీవో అసోసియేషన్ అద్వర్యంలో అసెంబ్లీ నియో జకస్థాయిలోర్యాలీ టూకేరన్, మానవహార%శీ% తదితర కార్యక్రమాలతో ఓటరులకి అవగా హనను కల్పిస్తారన్నారు. వచ్చేనెలలో వివిధ తేదీల్లో జరిగేస్వీప్ కార్యక్రమాలలో పలువర్గా లకి చెందిన ప్రజలందరూపాల్గొని కార్యక్రమా లను విజయవంతంచేయాలన్నారు. అలాగే ఓటరు నమోదు, ఓటింగ్ శాతం పెరగడంలో రాష్ట్రస్థాయిలోని మన జిల్లాను మొదటిస్థానం నిలబెట్టేందుకు కృషిచేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజలని కోరారు

# ధాన్యం విక్రయంలో నిబంధనలు తప్పనిసరి

**ఏటూరునాగారం, నవభూమి** ధాన్యం విక్రయించే ముందు ప్రభుత్వ నియమాలు కచ్చితంగా నిబంధనలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ సూచించారు. శుక్రవారం ఖరీఫ్ 2024-25 సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు చేసే పద్ధతులపై ఏటూరునాగారంలోని రైతు వేదికలో కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జిలు, బక్ కీపర్లు, వ్యవసాయాధికారులు, ఆదర్శ రైతులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతుల కొనుగోలు, చెల్లింపులకు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్లో ఏ విధంగా నమోదు చేయాలో సూచించారు. తేమశాతం గుర్తింపు, దొడ్డు, సన్న రకాల గుర్తింపు ఆన్‌లైన్లో నమోదు, తదితర అంశాలపై వివరించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి వచ్చే ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేయాలని, ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యం పట్ల చిత్తశుద్ధితో ఉంది

### ఎమ్మెల్యే దొంతి
### నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన విద్యార్థుల పరిచయ వేదికలో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి






**నర్సరాపేట నవభూమి అక్టోబర్ 26** నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్‌లో నూతన విద్యార్థుల పరిచయ వేదిక కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకుల కృషితో కళాశాల స్వయం ప్రాతిపత్తిని పొందిందని కళాశాల అభివృద్ధికి గతంలో కృషి చేశామని ప్రస్తుతం 20 లక్షల రూపాయలతో నూతన క్లాస్రూమ్లు నిర్మాణం జరిగిందని స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం 20 నుండి 25 కంప్యూటర్ సిస్టమ్స్ ఏర్పాటు చేసి డిగ్రీ పూర్తయిన వెంటనే స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యం పట్ల చిత్తశుద్ధితో ఉందని గతంలో నర్సంపేట నియోజకవర్గంలో 5 కస్తూరిబా స్కూలు రెండు మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ కళాశాల అభివృద్ధికి మరిన్ని నిధులు తెచ్చి విద్యార్థులకు పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని మహిళా విద్యార్థినీలు హాస్టల్ భవనం నిర్మించి వసతి కల్పిస్తామని అన్నారు అనంతరం డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని రచించిన ఆంగ్ల పుస్తకాన్ని ఆవిష్కరించడంజరిగింది.దాంతోపాటు వరంగల్ లోని కిట్స్ కళాశాలలో మరియు ఆన్లైన్లో ఏర్పాటుచేసిన క్విజ్ లిటరేచర్ కాంపిటీషన్లో ఉన్నత ఫలితాలను సాధించిన విద్యార్థినులకు ప్రశంస పత్రాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థి నీ విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఆర్థిక చేయూత

**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్(26)** ఉన్నత విద్యనభ్యసించడానికి ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్న ఓపేద విద్యార్థినికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అండగా నిలిచారు. ఆర్థిక సాయం అందజేసి మరో సారి తన మంచి మనసును చాటుకున్నారు. ధర్మసాగర్ మండలం దేవునూరుకు చెందిన పొడిశెట్టి ప్రతాప్ కుమార్తె పల్లవికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాప్రభుత్వమెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.అయితే కాలేజీ ఫీజు కట్ట లేక ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న విషయం తెలుసుకున్న వరంగల్ ఎంపీడాక్టర్ కడియం కావ్య వెంటనే స్ప%శీ%దించారు.విద్యార్థినిని హనుమకొండలోని క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని కాలేజీలో ఫీజును కట్టడానికి అర్థికగా అందజేశారు. ఈసందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ బాగా చదువుకొని తల్లిదండ్రులు,గ్రామానికి మంచి పేరుతీసుకురావాలని,పేదలకువైద్యంచేయాలనివిద్యార్థికిఎంపీసూచించారు.విద్యార్థినికి ఆర్థిక సాయం చేసిన ఎంపీకి కుటుంబసభ్యులు,నేతలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ జేశారు.



### జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న

# నామకరణం చేయాలి

◆ మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్



**నవభూమి నర్సరాపేట ప్రతినిధి అక్టోబర్ 26** కామారెడ్డి జిల్లా లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిపెస్టో లో ప్రకటించిన విదంగా జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో కుల గనన జరిగి స్థానిక ఎన్నికలు జరుగక ముందే జనగామ జిల్లా పేరును మార్చాలన్నారు.సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా మారిన అనంతరం స్థానిక ఎన్నికలు జరిగితే బాగుంటుందన్నారు.తెలంగాణా రాష్ట్ర గీత కార్పొరేషన్ కు చైర్మన్, పాలక మండలిని నియమించడంతో పాటు కార్పొరేషన్ నిర్వహణ కోసం 500 కోట్లు బడ్జెట్ కేటాయించాలని పేర్కొన్నారు.గత ప్రభుత్వం హయాం లో గీత కార్మికులకు చెల్లించాల్సిన బీసీ కార్పొరేషన్ బకాయిలు,పెండింగ్ లో ఉన్న ఆబకారి శాఖ ఎక్స్ గ్రేషియా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు.తాటి చెట్ల పై నుంచి పడి చనిపోయిన గీత కార్మికులకు పది లక్షలు, శాశ్వతంగా వికలాంగులయిన వారికి ఐదు లక్షలు తక్షణమే చెల్లించాలని,యాభై సంహోత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి నెలకు ఐదు వేలు పింఛన్ ఇవ్వాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి జునూరి నరేష్ గౌడ్, యువజన సంఘం డివిజన్ కార్యదర్శి నాంపల్లి వెంకట్ గౌడ్, ఖానాపురం, చెన్నారావు పేట మండలాల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, మేరుగు గంగాధర్ గౌడ్, కమలాపురం గౌడ సంఘం అధ్యక్షులు గాదెగోని వీరాస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు

# చిత్తశుద్ధితో పనిచేయాలి

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





**వరంగల్ నవభూమి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26.** వరంగల్ జిల్లా గ్రేటర్ మున్సిపల్ పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచర్ల రైతు వేదిక భవనంలో జిడబ్ల్యూ ఎంసీ పరిధిలోని 15 వ డివిజన్ లో గల అభివృద్ధి పనుల పురోగతి, సమస్యల పరిష్కారంపై శనివారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,మేయర్ శ్రీమతి గుండు సుధారాణి , కమిషనర్ డా.అశ్విని తానాజీ హాజరయ్యారు.అనంతరం రెడ్డిపాలెం గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రజలు అధికారులతో ప్రజలు ఎదుర్కొంటా సమస్యలను అడిగి తెలుసుకుని వారి పరిష్కారాన్ని కృషి చేస్తానని అన్నారు.15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామ పరిధి లోని శానిటేషన్, నీటి సరఫరా, వివిధ ప్రభుత్వ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వైద్య సేవలు, గుడుంబా, గంజాయి నిర్మూలన, తదితర సమస్యల పురోగతి గురించి ఎమ్మెల్యే సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సహకారం లేనిది అధికారులు ఏమి చేయలేరని సమస్యల పరిష్కారానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.ప్రభుత్వంపై ఆధారపడకుండా సామాజిక బాధ్యత తో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు.వచ్చే ఐదు సంవత్సరాలలో లోగా ప్రాధాన్యత క్రమంలో చేసి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**తొర్రూర్-నవభూమి:** మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో పెద్దచెరువులో మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా మత్స్యశాఖ అధికారులతో కలిసి చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు. శనివారం అమ్మాపురం పెద్ద చెరువులో 50వేల చేప పిల్లలను వదులుతున్నట్లు వారు తెలిపారు. మత్స్యకారుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని సంక్షేమ పథకాలు, నామినేటెడ్ పదవుల సందర్భంలో కూడా ముదిరాజులకు సముచితస్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు సంచు సంతోష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, డైరెకర్ అచ్చి రెడ్డి, తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, గ్రామపార్టీ అధ్యక్షులు జగన్, తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు దొనక ఉప్పలయ్య, ముద్దం విక్రమ్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముద్దం మహబూబ్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, మత్స్యశాఖ అధికారులు, మత్స సహకార సంఘం సొసైటీ ప్రతినిధులు కొత్తూరు రమేష్, గుంటుక బిక్షం, ముత్తయ్య, నారాయణ, కాగు సాయిలు, గుంటక వెంకన్న, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

